

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 24 । నవంబర్ । 2023 । పేజీలు : 10


# నేడు ప్రియాంక పర్యటన



### కొత్తగూడెంలో ప్రచారం
### రేపు ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిరలో పర్యటన

**ఖమ్మం, నవంబర్ 23(మనం బ్యూరో):** నేడు జిల్లాకు ఏఐసిసి అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్నారు. నేటి మధ్యాహ్నం 12:00 గంటలకు పాలకుర్తిలో, 1:30 గంటలకు హుస్నాబాద్‌లో ప్రచారం చేయనున్నారు. సాయంత్రం 3:00 గంటలకు కొత్తగూడెం వస్తారు. అక్కడ ప్రచారం అనంతరం ఖమ్మం చేరుకుని బస చేయను న్నారు. 25న ఉదయం 11:00 గంటలకు ఖమ్మం,పాలేరు, సత్తుపల్లి, మధిర ప్రచార సభలలో పాల్గొంటారు. అక్కడి నుండి విజయవాడకు చేరుకొని గన్నవరం ఎయిర్ పోర్టు నుండి ఢిల్లీకి వెళ్తారు.



# మాణిక్ సర్కార్‌కు ఘనస్వాగతం

### నేడు ఖమ్మంలో ప్రచారం

**ఖమ్మం, నవంబర్ 23(మనం న్యూస్):** సిపియం ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ కు సిపిఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ఘన స్వాగతం పలికారు. ఖమ్మం నియోజకవర్గంలో సిపియం అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు మాణిక్ సర్కార్ ఖమ్మం చేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ , జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు , బండారు రమేష్, యం.ఎ.జబ్బార్,నవీన్ రెడ్డి,జిల్లా నాయకులు ఖిజు.మీరా , భుక్యా శ్రీనివాసరావు , ఉపేందర్,సైదులు తదితరులు ఉన్నారు.

### వ్యాపార సముదాయాల్లో

# పువ్వాడ ప్రచారం

**ఖమ్మం, నవంబర్ 23(మనం బ్యూరో):** ఖమ్మం నగరం 37వ డివిజన్ కమాన్ బజార్, కస్బా బజార్ లోని వ్యాపార సముదాయాల్లో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. బట్టల దుకాణం, స్టీల్ దుకాణం, ఫాన్సీ, బుక్ స్టాల్స్, రెడీమేడ్స్, మెడికల్ షాప్స్, స్వీట్ షాప్స్, ఎలక్ట్రికల్ దుకాణం ఇలా ప్రతి షాప్ కు వెళ్లి యాజమానులు, అక్కడ పని చేస్తున్న చిరు ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.చిన్నారులు, మహిళలు అజయ్ కుమార్‌తో సెల్ఫీ లు దిగేందుకు ఉత్సాహం చూపారు. వారికి సెల్ఫీ ఇచ్చి తనకు ఓటు వేయాలని కోరారు. ఖమ్మం నగరంలో వర్తక, వాణిజ్య వ్యాపారులు సజావుగా సాగేందుకు చిత్తశుద్ధితో పని చేశానని గుర్తు చేశారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా ఇక్కడ ఎలాంటి చందాలు, దందాలు లేకుండా ఎవరి వ్యాపారాలు వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు.ముఖ్యంగా ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల మందకొడిగా ఉన్న వ్యాపారాలు వ్యాప్తి చెంది అనేక దుకాణాలు, షోరూమ్స్ ఇక్కడికి వచ్చాయని పేర్కొన్నారు.ఇక్కడ ప్రజలు తమ తమ జీవన విధానాలను అనుగుణంగా ఎవరి వ్యాపారాలు వారు



చేసుకుని మంచి స్థితికి వచ్చేందుకు ఆఖిఖి ప్రభుత్వం మీకు అండగా నిలిచింది అన్నారు.నేను లోకల్.. ఇక్కడి వాడిని.. ఇక్కడే పుట్టిన.. ఇక్కడే పెరిగిన.. ఇక్కడే మెడికల్ కళాశాల, హాస్పిటల్ పెట్టిన. ఖమ్మం పై నాకున్న ప్రేమ అభిమానం బయట నుండి వచ్చిన వ్యక్తులకు ఉండదన్నారు.కేవలం ఎన్నికలప్పుడే వచ్చి వెళ్లిపోయే వాళ్ళను పట్టించుకోవొద్దు అని, గెలిచినా ఓడినా మా కుటుంబం ఖమ్మం లోనే ఉందని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమర్, షౌకత్ అలీ, గార్లపాటి సంతోష్, తౌసిఫ్, వినోద్ లాహోటి, అజీజ్, వీరేష్ గౌడ్, గణేష్, ఫారుక్, గౌరీ, నజిముద్దిన్, ఎస్కె షకిన, నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# దొర చేతిలో తెలంగాణ బందీ

### రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...
### ప్రజారాజ్యాన్ని తెచ్చుకుందాం..
### పాలేరు కాంగ్రెస్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, నవంబర్ 23(మనం బ్యూరో):** సాధించుకున్న తెలంగాణ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఓ దొర చేతిలో బందీ అయింది.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది, దొర చేతికి అప్పగించడానికి కాదని, సామాన్య ప్రజానీకానికి మంచి చేయడానికి పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆ దొర ఫామ్ హౌస్ నుంచి బయటికి వస్తాడని, ఎన్నికలు అయిపోతే సామాన్య ప్రజానీకం కష్టాలల్లో ఉన్నప్పుడూ ఏనాడూ పాలుపంచుకోడని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే ఇంద్రలోకం చంద్రలోకం చూపించి మాయ మాటలు చెబుతాడని విమర్శించారు. ఈ దొర మాయమాటలకు మోసపోతే మళ్ళీ మనం గోస పాలవుతాం.. ఇందిరమ్మ రాజ్యంతో మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజారాజ్యాన్ని తెచ్చుకుందామన్నారు. నిత్యం మీతోనే ఉంటానని, మిమ్మల్ని కాపాడుకుంటూ ఉంటానన్నారరు. నెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మీ శీనన్న ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని



కోరారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇప్పటివరకు ప్రజల సొమ్ము దోచుకొని దాచుకున్నాడు... దోచుకొని దాచుకున్న సొమ్ముతో అక్కడ రేవంత్ రెడ్డిని, ఇక్కడ నన్ను ఓడించడానికి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.. ఎమ్మెల్యే ఉపేందర్రెడ్డి ప్రజల కోసం బాధపడుతున్నట్లు కన్నీరు కార్చుతున్నారని, ఒక వ్యక్తి కన్నీరు పెడుతున్నాడని ఆలోచిస్తే రాబోయే ఐదు సంవత్సరాలు మనం ఆ కన్నీళ్లు భరించాల్సి వస్తుందన్నారు. మీరు ఉన్నారనే ధైర్యంతోనే కేసీఆర్ ని ఎండగడుతున్నానని, రేపు అసెంబ్లీలో తప్పకుండా అధికారపక్షంలో నేను, ప్రతిపక్షంలో కేసీఆర్ ఉంటాడని విమర్శించా ం ు . అసెంబ్లీలో ప్రతిరోజు చే సిన తప్పులను నిగ్గదీసే కార్యక్రమం ఉంటుందన్నారు.





# గద్దర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తా

- జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- కొత్తగూడెం నుండే తెలంగాణా రాజకీయాలకు జన సేన పోరాట పంథా ప్రారంభిస్తున్నా
- ఆంధ్రా లో రౌడీ , గూండాలను ఎదుర్కొన్నా అంటే

  తెలంగాణా ఉద్యమ స్ఫూర్తి కారణం
- జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావును గెలిపించండి



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 24 (మనం ప్రతినిధి)** : తెలంగాణా ఉద్యమ స్పూర్తి గద్దర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పవన్ కళ్యాణ్ హాజరై ప్రసంగించారు. వేముల కార్తీక్ కు పవన్ కళ్యాణ్ అభినందన. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో జనసేన పార్టీ నిలబడి ఉందంటే అది కొత్తగూడెం కు చెందిన వేముల కార్తీక్ లాంటివాళ్ళు పార్టీలో ఉండబట్టేనని పవన్ కళ్యాణ్ వేముల కార్తీక్ అభినందనలు తెలిపారు. కొత్తగూడెం సీటు ముందుగా వేముల కార్తీక్ కు కేటాయించడం జరిగిందని, రాజకీయ అనుభవజ్ఞుడు లక్కినేని సురేందర్ రావు తాను కొత్తగూడెం నుంచి పోటీ చేస్తానన్న సందర్భంలో వేముల కార్తీక్ స్వచ్ఛందంగా తన సీటును వదులుకొని లక్కినేని సురేందర్ కు స్థానం కల్పించినందుకు పవన్ కళ్యాణ్ వేముల కార్తీక్ ను అభినందించారు. నరేంద్ర మోడీ తో ఉన్న సాన్నిహిత్యం సందర్భంగా బిజెపితో ఉన్న పొత్తుతో దాదాపు 28 మంది తమ సీట్లను బిజెపికి కేటాయించడం అయినావారు తనకు అండగా నిలబడడం హర్షించదగిన విషయమని పవన్ కళ్యాణ్ తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోనూ దేశంలోనూ మరోసారి రావాలని పవన్ కళ్యాణ్ కోరుకున్నారు.

## తెలంగాణలో పేపర్ లీకులు బాధాకరం


నిరుద్యోగులకు నోటిఫికేషన్లు వేసిన తర్వాత జరిగిన పరీక్షల పేపర్లు లీక్ కావడంతో ఎంతమంది నిరుద్యోగులు చనిపోయారని ఇది చాలా బాధాకరమైన బీజేపీ ప్రభుత్వం వస్తే జాబ్ క్యాలెండర్ ద్వారా అనేక మంది యువకులకు ఉద్యోగాలు వస్తాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఓ పక్క గ్రేటర్ హైదరాబాదులో ఎకరం 100 కోట్లు పైగా పలుకుతుందని, కొత్తగూడెం మరోపక్క కొత్తగూడెం ఇల్లెందు లాంటి ప్రాంతాల్లో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎన్నో అవస్థలకు గురవుతున్నారని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ పద్ధతి కచ్చితంగా మార్పు చెందాలని అన్ని ప్రాంతాలు సమానంగా ఎదగాలని పవన్ కోరుకున్నారు. 2004 నుండి పెరిగిన కరప్షన్ 2004 నుండి కరప్షన్ బాగా పెరిగిపోయిందని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జలయజ్ఞం పేరిట దోపిడీ జరిగిందని తిరిగి తెలంగాణలో అదే తంతు కొనసాగుతుందని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆంధ్రా లో రౌడీ , గూండాలను ఎదుర్కొన్నానంటే తెలంగాణా ఉద్యమ స్ఫూర్తే కారణమని పవన్ పేర్కొన్నారు. తన ఇజం, హ్యూమనిజమని, తెలంగాణా తనకు మానవత్వం నేర్పిందిని సోషలిజం తమ విధానమని, నరేంద్ర మోడీ విధానాల వల్ల తెలంగాణాలో పొత్తు తో ఎన్నికల బరిలో నిలిచామని పవన్ కళ్యాణ్ తెలిపారు. త్యాగాల తెలంగాణాలో దశాబ్ద కాలం వేచి చూసే ధోరణి అవలంభించామని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. పోరాటాల గడ్డ పోరు తెలంగాణా ఉద్యమ కేంద్రంలో ఇంతటి ఘన స్వాగతం తనకు స్ఫూర్తి దాయకం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కొత్తగూడెం నుండే తెలంగాణా రాజకీయాలకు జన సేన పోరాట పంథా ప్రారంభిస్తున్నా నాని పవన్ కళ్యాణ్ తెలిపారు. నరేంద్ర మోడీ లాంటి నాయకత్వం దేశానికి ఆదర్శంగా ఉందని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉంటాననీ, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని పవన్ కళ్యాణ్ తెలిపారు. తెలంగాణ ఓ నిప్పు కణిక తెలంగాణ పేరు వింటేనే తనకి రోమాలు నిక్కపొడుస్తాయని, తెలంగాణలో ప్రతి ఒక్క యువకుడు ఒక నిప్పు కణిక లాంటివాడని, తెలంగాణ యువకుల్లో ఫైర్ ఉంటుందని పవన్ కళ్యాణ్ తెలంగాణను తెలంగాణ ధీరత్వాన్ని కొనియాడారు. తనకు అన్ని రాజకీయ పార్టీలతో సంభందాలు ఉన్నప్పటికీ , మోడీతో రాజకీయ ప్రాధాన్యత ఉందని పవన్ పేర్కొన్నారు. జల దోపిడీ కి వ్యతిరేకంగా తెలంగాణా ఉద్యమం, తెలంగాణా సాధించి దశాబ్దం అయినా జలయజ్ఞం పేరుతో దోపిడీ జరుగుతోందని పవన్ ఆరోపించారు. వామపక్ష ఆశయాలతో ముందుకు సాగుతున్నానని, ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న తెలంగాణాలో 19 లక్షల కౌలు రైతుల నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. తెలంగాణా భవిష్యత్ నినాదంతో జనసేన ఉద్యమం జరుపుతుందని, తాను భయపడను, పారిపోనని యువకుల భవిష్యత్ కోసం తెలంగాణాలో జెండా పాతుతానని పవన్ కళ్యాణ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి విఫలమైనందున, మార్పు అవసరం ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జనసేన బిజెపి కలిసి ఉన్నాయంటే దానికి ముఖ్యమైన వ్యక్తి సునిల్ దేవధర్ అని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి సీనియర్ రాజకీయ నాయకుడు, రాజకీయ అనుభవజ్ఞుడు కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి లక్కినేని సురేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పవన్ కళ్యాణ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొత్తగూడెం అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, యువ నాయకుడు లక్కినేని సాయి, వైరా అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి సంపత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జలగం వెంకట్రావుకు తెలుగుదేశం మద్దతు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 23 (మనం ప్రతినిధి) :** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జలగం వెంకట రావుకు, నవంబర్–30 వ తేదీన జరుగే ఎన్నికలకు కొత్తగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మద్దతు మరియు సంఘీభావం తెలుపటం జరిగిందని తెలుగుదేశం పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కళ్యాణం లక్ష్మీపతి మీడియాకు వెల్లడించారు. గురువారం పాల్వంచ పట్టణం లో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు వడ్లమూడి పూర్ణచంద్రరావు ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగా జలగం వెంకట రావు రాబోవు స్థానిక సంస్థల్లో జరుగు ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ కి పూర్తి మద్దతు ఉంటుందని, గ్రామీణ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎన్నికల్లో నిలబడేందుకు సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు, తన ఎన్నికల గుర్తు అయిన సింహం గుర్తు గెలుపు పై ప్రచారం చేయవలసిందిగా కోరారు, దీనికి ఇరుపక్షాలు అంగీకారానికి రావడం జరిగిందని, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కనుకుంట్ల కుమార్ , రాష్ట్ర నాయకులు కనగాల సాంబశివ రావు , పట్టణ పార్టీ అధ్యక్షులు కళ్యాణం లక్ష్మీపతి, మరియు కొత్తగూడెం, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, పాల్వంచ మండలాల నాయకులు మండవ సురేష్, అక్బర్ బాషా, తాజుద్దీన్, ఐటీడీపీ నాయకులు ఆనంద్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, అధికార ప్రతినిధి కత్తి శ్రీనివాస రావు, రాముల నాయక్, బడే మియా, బీసీ నాయకులు వీరాచారి గారు, రాము, ఆలపాటి ప్రసాద్ , నిమ్మగడ్డ రమణ, సపావట శివా, బానోతు రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున నియోజకవర్గ గ్రామీణ, పట్టణ ప్రజలందరికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి, అభివృద్ధికి



కృషి చేసే విజన్ ఉన్న నాయకుడు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి జలగం వెంకట రావుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కొత్తగూడెం ఓటర్ మహాశయులకు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం | www.manamnews.com | epaper.manamnews.com | శుక్రవారం | ఖమ్మం | 24 | 11 | 2023 | Follow : @Manamnews | మనం | 3

# జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన సాయిస్ఫూర్తి డి.ఎ.వి విద్యార్థిని



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 23 ( మనం న్యూస్ ) :** ఇటీవల భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారిచే నిర్వహించబడిన మున్సిపాలిటీ స్థాయి తెలుగు, ఇంగ్లీష్ భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బి. గంగారంలోని సాయిస్ఫూర్తి డి.ఎ.వి. స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ తణుకు శేష సాయి శ్రీ మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ స్థాయిలో 27 పాఠశాలల విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయగా వారిలో సాయిస్ఫూర్తి డి.ఎ.వి విద్యార్థిని ఎన్. భవ్య నాగరత్నం జిల్లాస్థాయిలో జరిగే వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో విజేతలుగా ఇంగ్లీష్ వ్యాసరచన పోటీలలో ఎన్. దన్య నాగరత్నం ప్రథమ బహుమతి, ఎన్. చరిష్మా ద్వితీయ బహుమతి, ఎమ్. రచన తృతీయ బహుమతి, సాధించగా తెలుగు వ్యాసరచన పోటీలలో ఎమ్. లావణ్య ప్రథమ బహుమతి, ఎమ్. సుస్మిత ద్వితీయ బహుమతి, బి. జాత రెడ్డి తృతీయ బహుమతి సాధించారని తెలిపారు. విద్యార్థులను సాయి స్ఫూర్తి హానరరీ చైర్మన్ ఎంపీ (మెంబెర్ అఫ్ పార్లమెంట్ ) బండి పార్థసారథి రెడ్డి , డి.ఎ.వి తెలంగాణ జోన్ సి%డ%డి రీజనల్ ఆఫీసర్ వి.ఎన్.ఎన్.కె. శేషాద్రి , సాయి స్ఫూర్తి డి.ఎ.వి. స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల డైరెక్టర్ సి. హెచ్. విజయ్ కుమార్ తమ అభినదనలు తెలిపారు.

# "సండ్ర కు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం సంపూర్ణ మద్దతు"



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 23 ( మనం న్యూస్ ) :** పేద ప్రజలకు మంచిసేవ అందిస్తూ, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతున్న సత్తుపల్లి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సండ్ర వెంకటవీరయ్య కి టీపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘ%శీ% జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు.రామారావు మాట్లాడుతూ, కరోనా కష్ట కాలంలో ప్రైవేటు టీచర్స్ కు అండగా ఉండి , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రైవేట్ టీచర్స్ వాణి వినిపించిన సండ్ర కు సంపూర్ణ గా మద్దతిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య గెలుపు కోసం ఐదు మండలాల్లో ఉన్న ప్రైవేటు టీచర్స్ ,మండల కమిటీలు ,యువజన కమిటీలు, జిల్లా కమిటీ సభ్యులు అందరూ కూడా నిస్వార్ధంగా పనిచేసే నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని నాయకులను కోరారు. సండ్రా గెలుపు ప్రైవేట్ టీచర్స్కు ఒక మలుపు కావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్ , జిల్లా సభ్యులు యేసుబాబు , మాజీ డివిజన్ అధ్యక్షుడు గోరంట్ల వంశీకృష్ణ, మాజీ జిల్లా సభ్యులు పెద్దిరెడ్డి పురుషోత్తం, డివిజన్ ఉపాధ్యక్షుడు బి.మురళి. ఎం.రాంబాబు, ఉస్మాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ బాధా శ్రీనివాస్ రెడ్డి గారితో పాటుగా 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**మధిర,నవంబర్23(మనం న్యూస్):** ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా షాక్ ఇస్తున్నారు. మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. నిదానపురం గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాధా శ్రీనివాసరెడ్డి తో పాటుగా ఆ పార్టీకి చెందిన 15 కుటుంబాలు వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు విఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం మరొకసారి ఏర్పడబోతుందని స్థానికంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేని ఉంటేనే మదిన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని దీనికోసం తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.





# చేకూరి కిషోర్ బాబు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ మాజీ సభ్యులు యలమంచిలి శివాజీ

**మధిర, నవంబర్ 23(మనం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, రైతు ఉద్యమ నాయకుడు, పార్లమెంటు, రాజ్యసభ మాజీ సభ్యులు, యలమంచిలి శివాజి గురువారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన చేకూరి కిషోర్ బాబు దశ దిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఇదే కార్యక్రమానికి హాజరయిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, యలమంచిలి శివాజి పలుకరించి క్షేమ సమాచారాలు అడిగారు. పాతరోజుల రాజకీయ విశేషాలను ఆత్మీయంగా నెమరు వేసుకొన్నారు. యలమంచిలి శివాజీ ప్రస్తుత తెలంగాణ రాజకీయాలను ఆసక్తిగా డాక్టర్ రామనాథం ను అడిగి తెలుసుకున్నారు. ఇదే కార్యక్రమానికి హాజరయిన ఎపి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ , ను కూడా డాక్టర్ రామనాథం మర్యాద పూర్వకంగా పరామర్శించారు. ప్రస్తుత రాజకీయాలను కాసేపు ముచ్చటించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, కొండబాల కోటేశ్వరరావు, స్వర్గీయ చేకూరి కిషోర్ బాబు సోదరుడు, వ్యాపారవేత్త రామకోటేశ్వరరావు, టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, రావుట్ల సత్యనారాయణ తదితరులు వున్నారు.





# ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ప్రముఖులు కౌన్సిలర్ మల్లాది వాసు



**మధిర,నవంబర్23(మనం న్యూస్):** పుట్టపర్తి సత్య సాయి బాబా బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయమని పట్టణ ప్రముఖులు కౌన్సిలర్ మల్లాది వాసు అన్నారు. గురువారం పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతి వేడుకలు మధిర సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లాది వాసు మాట్లాడుతూ సత్య సాయి బాబా సేవలను కొనియాడారు. అనంతరం సత్య సాయి బాబా జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి సత్య సేవా సమితి సభ్యులకు అందించారు. ఆ తర్వాత సత్యసాయి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ కోన మోహన్ రావు, మండల కన్వీనర్ మురళీకృష్ణ ,సభ్యులు చీదిరాల సత్యనారాయణ, కోట చక్రధర్ రావు, చెడే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన యాదవ సంఘం



**ఖమ్మం, నవంబర్ 23 ( మనం న్యూస్ ) :** ఖమ్మం లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు గారి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదిమంది అభ్యర్థులను 60 శాతం ఉన్న బీసీల తో పాటుగా యాదవ కురుమలు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అదేవిధంగా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలను, యాదవ కురుమలను భాగస్వాములు అయ్యేవిధంగా కాంగ్రెస్ పార్టీ చూసుకుంటుందని తెలియజేశారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు.డాక్టర్ లోకేష్ యాదవ్. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, అధికార ప్రతినిధి,మేకల మల్లి బాబు యాదవ్.(గొర్రెల మేకల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులు,మచ్చ శ్రీనివాసరావు యాదవ్ (యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, లోగిడి వెంకన్న యాదవ్ (యాదవ సంఘం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్, దుబాకుల వెంకటేశ్వరావు యాదవ్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పల్లెబోయిన చంద్ర యాదవ్, సత్తి వెంకన్న యాదవ్, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

## – టీజేఎస్ జిల్లా కన్వీనర్ వర్ధబోయిన బాబు



**ఏన్కూరు, నవంబర్ 23(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వర్ధబోయిన బాబు పిలుపునిచ్చారు. గురువారం ఏన్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలంటూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పూర్తిస్థాయిలో మద్దతిస్తూ వారి గెలుపు కోసం కృషిచేసి గెలిపించుకోవాలని తెలియజేశారు. అందుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు.

# మీ ఓటుతో భట్టికి తోడుగా నిలవండి మీకు తోడు ఉంటా అభయమిస్తున్న..

- అమ్మ మాటే మహిళలకు అభయ హస్తం...
- అమ్మే మీ తోడు ఎయ్యాలి హస్తానికి మీ ఓటు...
- 22వ వార్డులో ఎన్నికల ప్రచారంలో అమ్మకు నీరాజనాలు, పెద్ద ఎత్తున చేరికలు



**మధిర,నవంబర్23(మనం న్యూస్):** పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయడం ద్వారా ఆ పార్టీ ఆరు గ్యారెంటీలతో మీకు అభయహస్తం గా తోడుగా నిలబడుతుందని సీఎల్పీ నేత మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతిమణి నందిని విక్రమార్క. అమ్మమ్మటే మధుర నియోజకవర్గ మహిళలకు అభయ హస్తం ప్రజలకు హామీ ఇచ్చారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22 12 వార్డుల్లో డివిజన్ అధ్యక్షులు సువర్ణ కంటి రామకృష్ణ (ఎస్ ఆర్ కె) ఇన్చార్జి మొండితోక సుధాకర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని స్థానిక నాయకులు ప్రజాప్రతినిధుల తో కలిసి నిర్వహించారు. వార్డు లో సమోసాల పద్మ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరిని పార్టీ కండువాలు కప్పి ప్రధానంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తమ సమస్యలను ఏకరువుపెట్టారు ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని పలువురు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. 10 ఏళ్లుగా ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా సువర్ణ కంటి రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి ధార నాగార్జున చల్లా నాగేంద్ర రామారావు లతో పాటు పలువురు ఇండ్లళ్లకు వెళ్లిన ఆమె వారి పరిస్థితులను చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దీనిపై స్పందించిన నందిని విక్రమార్క త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని అన్నారు. ఈ ప్రభుత్వంలో మీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భట్టి విక్రమార్క కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పలువురురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సండ్ర వెంటే మేమంతా....యర్రబోయినపల్లి యూత్



**కల్లూరు నవంబర్ 23( మనం న్యూస్):** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువకులు సండ్ర వెంటే మేమంతా ఉన్నామని ఆయన విజయం కోసమే పనిచేస్తామని యర్రబోయినపల్లి యువకులు ముక్తకంఠంగా అంటున్నారు. గురువారం బిఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు కొమ్మినేని నరసింహారావు ఆధ్వర్యంలో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం పనిచేస్తామని ఎవరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన మా ఓటు సండ్రకే వేస్తామని ఆయన వెంటే మా పయనమని తీర్మానం చేశారు.బుధవారం జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో బలవంతంగా నా మెడలో కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి మమ్మల్ని మోసం చేశారని అది నిజం కాదని తెలియజేయడానికి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సమక్షంలో యువకులంతా బిఆర్ఎస్ కండవలు కప్పుకున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పోట్రు ప్రవీణ్ కుమార్, పొట్రు రామకృష్ణ, కారుమంచి బసవయ్య, నామ వెంకటి, కోట అర్జున్, జెట్టి మురళి, గద్దల రామారావు, కోట నాగేశ్వరరావు, నల్లగట్ల కాటయ్య, కోట వెంకటేశ్వర్లు, కాకర్ల రామకృష్ణ ,పోట్రూ రామకృష్ణ, పాల్గొన్నారు.

# కల్లూరు లో జరిగే ప్రియాంక గాంధీ రోడ్ షో ను విజయవంతం చేయాలి



**కల్లూరు టౌన్ నవంబర్ 23(మనం న్యూస్):**కల్లూరు పట్టణంలో నవంబర్ 25 తేదీన జరగబొయ్యే విజయభేటీ సభ కు విచ్చేయుచున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఏ ఐ సీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ రోడ్డు షో మరియు కార్నర్ మీటింగ్ ను విజయ వంతం చేయాలని గురువారం కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు అధ్యక్షతన విలేఖరుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సీపీ ఐ ,తెలుగుదేశం పార్టీలు కు చెందిన నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని రమేష్,జాస్తి శ్రీనివాసరావు ,గోవి రెడ్డి ,పెడ్డ బోయిన నర్సింహారావు,దయాకర్ బాగం ప్రభాకర్ చౌదరి,కృష్ణారెడ్డి,దామాల రాజు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రాజకీయాలకు నాంది పలుకుదాం..!

సకల జనుల పార్టీ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బాల ప్రసాద్



**కల్లూరు నవంబర్ 23 (మనం న్యూస్):** 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎన్నో రాజకీయ పార్టీలను అధికారులు తీసుకొచ్చాం. పార్టీలు మారాయి. అభ్యర్థులు మారారు. కానీ నిరుపేదల బతుకుల్లో మార్పు రాలేదు. పేదవాడు పేదవాడి గానే ఉన్నాడు. ధనవంతుడు మరింత ధనవంతులు అవుతున్నారు. ఆర్థిక అసమానతలు పెరుగుతూనే ఉన్నాయని సకల జనుల పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రముఖ కవి, సినీరచయిత, ప్రముఖ ప్రజ్ఞాశాలి బాల ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత సామాన్యులను వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. సకలజనుల అభివృద్ధి జరిగితేనే సామాన్యుల బ్రతుకులు మారతాయని పేదవాడి కోసమే పుట్టిన పార్టీ సకల జనుల పార్టీయని అన్నారు. యువత రాజకీయాల్లోకి అడుగుపెట్టి నూతన స్వచ్ఛమైన రాజకీయ వ్యవస్థని రూపొందించాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. కొత్త రాజకీయాలకు నాంది పలికి పాత రాజకీయాలకు స్వస్తి చెప్పాలంటే ఓటు అనే ఆయుధంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రస్తుతం మీరు పని చేస్తున్న పార్టీలోని నాయకులు మీకు నచ్చకపోతే మీ ఓటు నాకే వేయండని వినూత్న రీతిలో ఓటర్లకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సకలజనుల పార్టీ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పాపిట్ల రామ్మూర్తి పాల్గొని సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బాల ప్రసాద్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.

# కందాళ గెలుపే లక్ష్యంగా పాలేరు గ్రామంలో ఇంటింటి ప్రచారం..



**కూసుమంచి , నవంబర్ 23 ( మనం న్యూస్ ) :** పాలేరు గ్రామంలోని పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి తరుపున పాలేరు బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలేరు గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు మరియు కందాళ అభిమానులు పాల్గొన్నారు.

# కొత్తూరులో కందాల గెలుపు కోసం ప్రచారం



**కూసుమంచి ,నవంబర్ 23 ( మనం న్యూస్ ) :**కొత్తూరు గ్రామంలో లోడిగా సైదులు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి సేవ కార్యమాలు గురించి యువత వివరిస్తూ కారు గుర్తు కి మాన ఓటు అంటు మీ అమూల్యమైన ఓటు కారు పై వేసి గెలిపించలని కోరుతూ , జై కెసిఆర్ జై తెలంగాణా, జై కందాల జై కందాల ప్రదర్శన నిర్వహించారు , ఈ కార్యక్రమం లో వినయ్ ,మధు ,ఉపేందర్ ,గోపి ,విష్ణు ,నవీన్ ,రామకృష్ణ, శ్రీకాంత్ ,మహేష్ ,పాల్గొన్నారు.

# దివ్యాంగుల మధ్య బొడ్డుచేతన పుట్టినరోజు వేడుకలు

## - 50 మంది దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణీ



**కల్లూరు నవంబర్23(మనం న్యూస్):** మండల పరిధిలోని చిన్న కోరుకొండ గ్రామపంచాయతీలో సర్పంచ్ నామ రాధమ్మ ఆధ్వర్యంలో సత్తుపల్లి డిపో వారు అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా బస్పాసులు పంపిణీ చేశారు. మధిర సబ్ జైల్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బొడ్డు నరసింహారావు-సుధా దంపతుల కుమార్తె చేతన పుట్టినరోజు సందర్భంగా అర్హులైన దివ్యాంగులందరికీ ఉచితంగా బస్సు పాసులు అందజేశారు. 50శాతం రాయితీతో కూడినబస్ పాస్ లతో పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణించ వచ్చునని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. వర్షిని పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుల మధ్య కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దివ్యాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం వారికి అవసరమైన బస్సు పాసులను అందించడం సంతోషకరంగా ఉందని బొడ్డు నరసింహారావు తెలిపారు. చిన్న కోరుకొండ గ్రామపంచాయతీ కి వచ్చి దివ్యంగుల అందరికీ బస్ పాస్ లు అందించటంపట్ల సర్పంచ్ నామారాధమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, నామ వెంకటేశ్వర్లు, సంగేపు నారాయణ, సంఘెపు వెంకటేశ్వర్లు, ముల్లంగి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

### రాష్ట్రంలో దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అమలు - ఆలోచించండి.. ఆగంకాకండి
### -డిసెంబర్ మూడు తరువాత కాంగ్రెస్, బిజెపి అడ్రస్ తెలంగాణలో ఉండదు..
### - బచ్చోడు తండలో కందాల ఉపేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**తిరుమలాయపాలెం నవంబర్ 23 మనం న్యూస్** : పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉందని, రాష్ట్రంలో దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, ప్రజలు ఆలోచించండి.. ఆగంకాకండి అని, డిసెంబర్ మూడు తరువాత కాంగ్రెస్, బిజెపిల అడ్రస్ తెలంగాణలో ఉండదని బిఆర్ఎస్ పార్టీ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మా ట్లాడుతూ ముసల మ్మకు అండగా నిలిచి పెద్దకొడుకు అయిన కేసీఆర్ ప్రవేశ పెట్టిన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు అని అన్నారు. దేశంలో ఏ సర్వే నిర్వహించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పల్లెలు, పట్టణాలు మొదటి స్థానంలో ఉన్నాయని అన్నారు.పాలేరు లో ఒక్క సారి పోటీ చేసి వారు మళ్లి నియోజకవర్గంలో కనిపించడం లేదని, ఇప్పుడు మళ్లి నియోజ కవర్గంలోని ఊర్ల పేర్లు తెలువని పారాషూట్ మళ్లి వచ్చారని, వారు పాలేరు ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడుగాలని అన్నారు. అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఆగం కావద్దని, ఆలోచించాలని, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లి కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోరారు. ప్రజలు బాగుంటే చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ గృహాలక్ష్మీ బిల్లులు, రైతుబంధు డబ్బులు, సంక్షేమ పథకాలు ఆపాలని ఎన్నికల కమీషన్ కు ఒక లేఖ రాసిందని, ప్రజలు గుర్తుంచుకోవాల న్నారు. ప్రజలు బాగుండాలనే ఆలోచన కాంగ్రెస్ వారికి ఉంటే ఎన్నికల కమీషన్ కు లేఖ ఎందుకు ఇచ్చారని, ఓట్ల కోసం వచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాల న్నారు. నెలలో గృహాలక్ష్మీ పథకం ద్వారా కట్టిన ఇండ్లకు డబ్బులు చెల్లిస్తామని అన్నారు. బిజెపి వాళ్లు మనల్ని నూకలు తినమని అంటున్నారని, మనం పడించిన పంట, మనం సంపాందించిన సంపద మన తెలంగాణ రాష్ట్ర ప్రజలకే దక్కలని, బిజెపి గుజరాతీ లకు కాదని, ఢిల్లీ వాళ్లకు కాదని అన్నారు. 60 యేండ్లు అధికారం ఇస్తే ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్క అవకాశం ఇవ్వం డని కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపో వద్దని అన్నారు. దమ్మింటే కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికా రంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఇక్కడి రావాలని అన్నారు. అధి కార దాహం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయు ధంతో ప్రజలు ఆ పార్టీ లకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ఏజెం డాగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని, మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడ ంకాయమని అన్నారు. మొదటి ఈవీఎం బాక్స్ 3 నెంబర్ మీద కారు గుర్తు నా ఫోటో ఉంటుందని, అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాల న్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబానికి 5 లక్షల కేసీఆర్ భీమా, రూ.400 లకే వంటా గ్యాస్ సిలిండర్, అసరా పెన్షన్లు రూ.5016కు పెంపు, మహిళలకు ప్రతి నెల మూడు వేల భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, అసైండ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత, అనాథ పిల్లలకు ప్రత్యేక పాలసీ, రైతు బంధు ఎకరాకు రూ. 16000, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, దివ్యాంగులకు రూ.6016 పెన్షన్, ఆరోగ్య శ్రీ పరి మితి 15 లక్షలకు పెంపు, మైనార్టీ సంక్షేమం మరింత పెంపు, స్వశక్తి మహిళ గ్రూపులకు భవనాలు, ఆగ్రవర్ణ పేదలకు గురు కులాలు ఏర్పాటు అవుతాయని కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాష బోయిన వీరన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం



**నేలకొండపల్లి నవంబర్ 23 మనం న్యూస్ :** నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాలేరు నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. తమ్మినేని వీరభద్రంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. విస్తృతమైన ప్రచారంలో పాల్గొన్న నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు మహిళా సంఘం నాయకులు, రమాదేవి, రాణి నరసింహరావు, వేముల శ్రీను, తమలపాకుల ముక్కంటి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి బాసటగా నిలిచిన స్నేహితులు



**మనం, సత్తుపల్లి నవంబర్ 23 :** ఎప్పుడో 30 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న ఓ స్నేహితురాలి పరిస్థితిని చూసి ఆ కుటుంబానికి బాసటగా నిలవాలని కొందరు స్నేహితులు ఆమెకు జీవనోపాధి కల్పించారు. సంఘటన సత్తుపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. సత్తుపల్లి పట్టణం పరిదిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలో 1992- 93 సం" 10వ తరగతి పూర్తి చేసిన స్నేహితులు ఇటీవల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో తమ స్నేహితురాలు సత్తుపల్లి పట్టణానికి చెందిన అలివేలు (రుక్మిణి) ఎటువంటి తోడు లేక ఆడపిల్లలతో కష్టాలు పడుతుందని తెలుసుకున్నారు. తెలుసుకున్నదే తడువుగా మిగతా స్నేహితులందరూ కలిసి ఆమెకు జీవనోపాధి కల్పించాలని భావించారు. ఆమెకు మిషన్ కుట్టడం నేర్చుకున్న విషయం తెలియడంతో ఆమె జీవనోపాధిగా ఉండేందుకు 30 వేల రూపాయిలు తోటి స్నేహితుల నుంచి సేకరించి కుట్టు మిషన్ కొనుగోలు చేశారు. గురువారం వీరికి విద్యను బోధించిన గణితం ఉపాధ్యాయులు రాంబాబు చేతుల మీదుగా రుక్మిణికి కుట్టు మిషన్ ను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. కుట్టు మిషన్ అందజేసిన వారిలో ఎండి షబానా, మాధురి, నీరజ, సుగ్గల జయశ్రీ, వాణి,రమాదేవి,పల్లవి తదితరులు ఉన్నారు,....

# సత్తుపల్లిలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ వి పి గౌతమ్

**మనం,సత్తుపల్లి నవంబర్ 23:** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారం, అయ్యగారిపేట, ఎన్టీఆర్ నగర్, సత్తుపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలను, పెనుబల్లి మండలం వంగముత్యాల బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెయింటింగ్ వేయించాలని, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో ఉండాలని, చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. టాయిలెట్స్ లకు సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పెయింటింగ్ కొరకు ఇంటీరియర్ కు రాయల్ ఏమర్సన్, ఎక్స్ టీరియర్ కి అపెక్స్ అల్టిమా పెయింట్ వాడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రహరీ గోడపై ఓటర్లను అవగాహనపరిచే పెయింటింగ్ లు వేయాలని అన్నారు. క్రొత్తగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు పూర్తి చేసి, వాడుకలో తేవాలన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట క్రౌడ్ మేనేజ్మెంట్ కి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ గురించి బూత్ లెవల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్ర పరిధిలోని





ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందజేయాలని, ఓటరు స్లిప్పు తీసుకున్నట్లు రశీదు తీసుకోవాలని అన్నారు. సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించి, డౌన్లోడ్ చేయించాలన్నారు.

ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, పీఆర్ డిఇ నళిని మోహన్, ఎంఇఓ సత్యనారాయణ, అధికారులు, తదితరులు ఉన్నారు.....

# సండ్ర గెలుపు కోసం ప్రత్యేక పూజలు

### శ్రీ అభయ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ



**కల్లూరు నవంబర్ 23 (మనం న్యూస్ ):** సత్తుపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని పెద్దచెరువు కట్టమీద ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ గత రెండు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత, ప్రజలనేత సండ్ర వెంకట వీరయ్య అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ యువనేత మేకల హనుమంతరావు, బీవీ, మేకల రవి, కాశీమళ్ళ పావనం, మేకల భాస్కరరావు, చింతలపూడి కృష్ణ, మేకల నాగేశ్వరరావు,మేకల ప్రసాద్, కోటా కర్ణ, పంబ రాజేష్, సిద్ధం పండు, కోటపాటి బలరాం, మేకల కిట్టు, ముత్తమాల రవి, మద్దెల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది

- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
- కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా ఎమ్మెల్యే సండ్ర
- సత్తుపల్లి సర్వముఖ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే సండ్ర
- రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి





**మనం,వేంసూరు నవంబర్ 23 :** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంసూరు మండలం కల్లూరుగూడెం, గుడూరు, మెద్దులగూడెం ,బీరపల్లి, రామన్నపాలెం, వైఎస్ బంజర, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని కాంగ్రెస్ పార్టీలో నాయకులకు కుర్చీల కొమ్ములాటే తప్ప పరిపాలన దక్షిత ఉండదని ఎద్దేవా చేశారు, ఆసరా పింఛన్ 2, వేలు దివ్యాంగుల పింఛన్ 4 వేలు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,16,000 అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని, కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా కొనసాగుతుందని, వచ్చే జనవరి నాటి నుంచి పేదవాడింటికల సహకారం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల 3 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం తో పాటు ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కింద 15 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్ష అందించడం జరుగుతుందని, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని కెసిఆర్ పాలనలో మరింత సంక్షేమ ఫలాలు పొందాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను విజ్ఞప్తి చేశారు, అనంతరం సత్తుపల్లి సర్వముఖ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఎమ్మెల్యే సండ్ర అని హైటిరో అధినేత రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి అన్నారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంసూరు మండలంలో ఎమ్మెల్యేతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కంకణ భద్ధుడై పనిచేస్తున్న వ్యక్తి నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా మీ వెంట ఉండి మీకోసం పనిచేసే వ్యక్తి సండ్ర వెంకట వీరయ్య అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు 5016 రూపాయలు, దివ్యాంగులకు 6016 రూపాయలు, అగ్ర కులాలలో పేదవారికి ప్రత్యేక గురుకుల ఏర్పాటుతోపాటు రైతుబంధు 16 వేల రూపాయలు, నియోజకవర్గంలో తల్లాడ కల్లూరు పెనుబల్లి వేంసూరు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వాన్ని బలపరిచి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ పగ్గుట్ల వెంకటేశ్వరరావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ ఒగ్గు సంజీవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మిరియాల ప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,......

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

### లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్



**పినపాక, నవంబర్ 23 (మనం న్యూస్ ) :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్ కోరారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కు ఒకసారి ఎన్నికలు వస్తాయని,రాజ్యాంగం నుంచి వచ్చిన ఓటు హక్కు చాలా శక్తి వంతమైనదన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30వ తేదీన జరిగే పోలింగ్ కనీసం 90% నుండి 100 శాతం ఓట్లు పోలింగ్ పరిస్థితి కనిపించాలని అన్నారు.సాధారణంగా సగటున ఎన్నికలు పోలింగ్ 70% మధ్యలోనే ఉంటుందని సుమారు 30% ఓటింగ్ దూరంగా ఉంటున్నారన్నారు. ముఖ్యంగా చదువుకున్న వారిలో ఎక్కువ శాతం ఈ హక్కు వినియోగించడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారని, విద్యావంతులు ఓటింగ్ లో పాల్గొనక పోవడం వల్ల సమర్థులైన అభ్యర్థులు విజయం సాధించలేకపోతున్నారన్నారు. సాధారణంగా మేధావులు, విద్యావంతులు, ఎలాంటి ప్రలోభాలలో కాకుండా ఓటు వేసే పరిస్థితి ఉంటుందని కాబట్టి ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు ,తమ ఓటు వేయడమే కాకుండా నిరక్షరాశులు, నిరుపేదలకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ శాతం పెరగాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని తెలిపారు.

## దమ్మపేటలో ఘనంగా సత్య సాయి బాబా 98వ జన్మదినోత్సవ కార్యక్రమం



**దమ్మపేట, నవంబర్ 23 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గాంధీ బొమ్మ సెంటర్లో వేంచేసి ఉన్న సత్య సాయి బాబా భజన మందిరంలో సత్యసాయి బాబా 98వ జన్మ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం ప్రత్యేక పూజలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు తదనంతరం మహా అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది అలాగే సత్య సాయి బాబా భజన మందిర నిర్వాహకులు పసుమర్తి వీరేశ్వర రావు జయప్రద దంపతులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 20 సంవత్సరాల నుంచి ఇదే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు అలాగే ఇదే రోజు రాత్రి భజన కార్యక్రమాలు మరియు మహిళా భక్తులకు లాటరీ ద్వారా చీరలు పంపిణీ కార్యక్రమం అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించబడుతుందని అలాగే సత్యసాయి 98 వ జన్మ పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు దారా యుగంధర్ మాడా శ్రీనివాసరావు మాడ వైకుంఠరావు దాస రోజు రామబ్రహ్మం పసుమర్తి తోషన్ పసుమర్తి జగన్నాథ రావు పసుమర్తి శ్రీధర్ మహిళా భక్తులు పసుమర్తి జయప్రద పసుమర్తి గౌరీ జ్యోతి సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఓట్లు అడిగే హక్కు నాకే ఉంది



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 23 (మనం ప్రతినిధి) :** సుజాతనగర్ నియోజకవర్గ కేంద్రంగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్పా ఈ 15 సంవత్సరాలలో ఏ అభివృద్ధి జరగలేదని కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని సర్వంచ్ తండా,గుడి తండా,రుప్లా తండా, కోయగూడెం, సింగభూపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, సుజాతనగర్ మండలంలో తనకు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు.మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు నడపాలని తాను మాత్రమే పోరాటం చేసినట్లు,పత్తి కొనుగోలు విషయంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై బీఎస్పీ ఆధ్వర్యంలో పోరాటం చేసినట్లు,గొల్లగూడెం గ్రామానికి రోడ్డు మంజూరు కోసం,సింగభూపాలెం రోడ్డు నిర్మాణం విషయంలో జరిగిన ఆలస్యాన్ని సైతం తానే ప్రశ్నించినట్లు గుర్తు చేశారు.రైల్వే బ్రిడ్జి వల్ల వర్షాకాలంలో పాదచారులు కూడా నడవలేని పరిస్థితిలో ఉన్నారని తాను మొక్కలు నాటి బాహ్య ప్రపంచానికి చూపించినట్లు చెప్పారు. తన గెలుపుతోనే సుజాతనగర్ రూపురేఖలు మారుతాయి అని ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,కాకటి బాబు,గుగులోత్ రాహుల్,పాయం శారద,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పదేళ్లు చేసింది ఏమీ లేదు

### తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే

### దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని ఈ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేయలేకపోయింది



**భద్రాచలం, నవంబర్ 23 (మనం న్యూస్) :** నిజాయితీ పరుడు,నిబద్ధతగల నాయకుడు పొదెం వీరయ్య ను గెలిపిస్తేనే భద్రాచలం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చత్తిస్గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో చత్తిస్గఢ్ రాష్ట్ర మంత్రివర్యులు కవాసి లక్మా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ సంఘాల చాలా ప్రాముఖ్యమైనదని, ఉద్యమాన్ని ఒక దిశ నిర్దేశంగా ముందుకు నడిపింది ఉద్యోగులేనని. పెద్ద చదువులు చదువుకొని నిరుద్యోగులుగా మిగిలిపోయి కూలీనాలీ చేసుకున్న తెలంగాణ యువతరానికి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఆనాటి ఉద్యోగ చేసి నడుం బిగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యపాత్ర పోషించారని ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో పదేళ్ల ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి కూడా న్యాయం జరగలేదని, గ్రూప్ వన్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని. ఇలాంటి అసమర్థ పాలనకు చరమగీతం పాడాలి అంటే, మరోసారి ఉద్యోగ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కెరటాల లాగా ఎగిసి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కేయాలని ఆయన అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను ఎలా ఓట్లు అడుగుతుంది. రామయ్యను విస్మరించిన ఈ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదు. అధికార పార్టీ ఆశ చూపిన పదవులకు డబ్బుకు ఆశపడకుండా నిబద్ధతగా ఉన్న పొదెం వీరయ్య నిగెలిపిస్తేనే రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పుణ్యక్షేత్రమైన భద్రాచల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఆనాటి బిజెపి పార్టీ థాయిలాలకు నేను అమ్ముడు పోకుండా నీతిగా ఉండబట్టే, చత్తిస్గఢ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నానని. భద్రాచలం ప్రజలు పొదెం వీరయ్య ని గెలిపించుకుంటే, తెలంగాణ రాష్ట్రంలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరయ్య తప్పనిసరిగా మంత్రి అవుతారని. ఈ నియోజకవర్గ నుంచి ఆయన మంత్రిగా ఉంటే మీ నియోజకవర్గ అద్భుతంగా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, తుమ్మల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీను, కుంచాల రాజారాం, ఎస్ కే అజీమ్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట





### డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 23 (మనం న్యూస్) :** పాత పాల్వంచ, కారకవాగులో కొత్వాల ప్రచారానికి మహిళల బ్రహ్మరథం మహిళ సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తున్నదని, కాంగ్రెస్ 6 గారంటీలలో అనేక పథకాలు చేపట్టనున్నదని కాంగ్రెస్ నాయకులు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచార పర్యటనలలో భాగంగా గురువారం పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ, కారకవాగులో కొత్వాల ఎన్నికల ప్రచారం చేసారు. పాత పాల్వంచలో గడప గడపకు ప్రచారంలో మహిళలు, ప్రజలు కొత్వాలకు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టారు. శాలువాలతో, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 6 గారంటీలను ప్రజల్లోకి తీసుకువెళు న్నారన్నారు. ఎన్నికల లో కాంగ్రెస్ బలపరిచిన కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళల కోరిక మేరకు కొత్వాల నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమాల్లో జకాంగ్రెస్, తెలుగు దేశం, సిపిఐ, మిత్రపక్షాల కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కోడు గ్రామంలో పిచ్చి కుక్కల స్వైర విహారం

### గ్రామంలో విపరీతంగా పెరిగిన కుక్కల బెడద

### ముగ్గురు పిల్లలను గాయ పరిచిన కుక్కలు





**ఆళ్లపల్లి, నవంబర్ 23 (మనం న్యూస్) :** మర్కోడు గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో సుమారు పదిమంది చిన్నారులపై దాడి చేయగా అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి, మర్కోడు గ్రామానికి చెందిన కేసరి సమ్మయ్య, రూప్సీ దంపతుల చిన్న కుమార్తె శ్రీ నిత్య 6 సంవత్సరాలు పాఠశాలకు వెళ్తున్న సందర్భంలో ఆ పాపపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి, ముప్పరపు రాము, మమత దంపతుల కుమార్తె సహస్ర 4 సం మధ్యాహ్నం స్కూల్ కి వెళ్లి వస్తుడగ ఆ బాలిక పై దాడి చేయగా భుజంపై తీవ్ర గాయాలు. గ్రామంలో సుమారు పదిమందికి పైగా పిల్లలపై కుక్కలు దాడి చేయడం జరిగింది. వెంటనే వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. గ్రామంలో ఎటు చూసినా కుక్కలు పదుల సంఖ్యల్లో ఉండి చిన్నారులు బయటికి వెళ్తే దాడి చేస్తుండడంతో పిల్లలు, మహిళలు, బయటికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో సుమారు 100 కు పైగా కుక్కలు తిరుగుతుండడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కుక్కలను నియంత్రించి ఎవరిపై దాడి చేయకుండా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని కుక్కల దడీ నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**పాల్వంచ , నవంబర్ 23 (మనం న్యూస్) :**పట్టణ పరిధిలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, సిపిఎం, టీడీపి, టీజేఎస్, ప్రజాపంతా బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కరకవాగు, సీతారామపట్నం, గట్టాయిగూడెం, వద్దుగూడెం, శ్రీనగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, నవభారత్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.





ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బిసి వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్ధ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసునీ, కూనంనేని సాంబశివరావు నీబద్ధత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే అని అన్నారు. అనంతరము ప్రతి వార్డ్ లో మహిళలు యువకులు వృద్ధులు నీరాజనాలు పట్టారు. ప్రచారంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు నన్ను ఎంతగానో ఆప్యాయంగా ఆదరించారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు నేను సుపరిచితుని పేదల బడుగుల అభ్యున్నతి కొరకు ఎన్నో రకాల ప్రజా సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. ప్రతి ప్రాంతంలో ప్రతి గడప తనకు తెలుసని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చెబుతారు మళ్ళీ కానరారు కానీ నేను మీ వాన్ని ఈ ప్రాంత నివాసిని మీ కష్టసుఖాల్లో మీ అండగా ఉండే నాయకున్ని, గతంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తులు నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కొరకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో 2009 నుండి 2014 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తీసుకువచ్చిన నిధుల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. నాటి అభివృద్ధిపనులను నేటి వరకు కొనసాగించి వాటిని మేమే తీసుకువచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రాంత ప్రజలతో నా అనుబంధం 45 ఏళ్ల నుండి కొనసాగుతుంది. నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతూ, ఎన్నో సంక్షేమ పథకాలను వారి చెంత చేర్చిన ఘనత ఈ ప్రాంత సిపిఐ పార్టీ దేనని చెప్పారు. నీతి, నిజాయితీ, నిబద్ధత తో ప్రజల పక్షాన పని చేసే పార్టీకి నాయకత్వం వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నవంబర్ 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీను, నాగ సీతారాములు, నూకల రంగారావు, టిడిపి కనగాల అనంతరాములు నల్లమల వేణు, వీరమాచినేని రత్నాకర్, పొందూరి నరసింహారావు, వీరమాచినేని నరేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగరపు శ్రీను కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ప్రజాపంత, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీనీ విమర్శించే హక్కు ఎవరికీ లేదు

**దమ్మపేట, నవంబర్ 23 (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట (నియోజకవర్గం), దమ్మపేట (మండలం) తాటిసుబ్బన్నగూడెం ((గ్రామంలో) జఅశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బుధవారం నాచారం గ్రామంలో మాజీ మంత్రి రేణుక చౌదరి చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఎవరైనా ఎక్కడైనా పర్యటించవచ్చు కానీ మాట్లాడే మాటల్లో నిజం ఉండాలి, ఎన్నికలు వచ్చాయని ఒక గిరిజన పై అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని,దళిత బంధు పథకంలో తాను అవినీతికి పాల్పడ్డారని రేణుక చౌదరి వ్యాఖ్యానించారనీ తాను దళిత బంధు పథకంలో ఏ ఒక్క రూపాయి అయినా అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే నా ఆస్తి మొత్తం ప్రజలకు రాసిస్తానని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే డబ్బులు తీసుకునే అంత మూర్ఖుడిని కాదని సహాయం కోరి గడప తొక్కిన ప్రతి ఒకరికి తనకి తోచినంత సహాయమే చేశారని. ఒక గిరిజన ఎమ్మెల్యే పై గిరిజన గ్రామాల్లో వచ్చి అవినీతి ఆరోపణలు చేస్తే ఇక్కడ గిరిజనులు ఇక్కడ చూస్తూ కుర్చోరని,తప్పుడు మాటలు మాట్లాడిన వారికి తగిన బుద్ధి చెబుతారని నరూపించక



పోతే ఆవిడ ఆస్తి మొత్తం ప్రజలకు రాసివ్వలని సవాల్ విసిరారు... నియోజకవర్గంలో వందమందికి దళిత బంధు అమలు అయిందని వాటిలో నేను అవినీతి చేశానని అంటున్నారని,మరి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గారి నియోజకవర్గంలో చింతకాని మండలంలో నూరు శాతం దళిత బంధు అమలు చేశారని మరి అక్కడి సీఎల్పీ నేత ఎంత మేరకు అవినీతి చేశారో రేణుక చౌదరి గారు చెప్పాలని దుయ్యబట్టారు. తన జీవితంలో ఎప్పుడు ఎవరిని విమర్శించలేదని, మొదటిసారి రేణుక చౌదరిని విమర్శిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు పుల్లయ్య బాబు రామారావు, తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

**పినపాక, నవంబర్ 23 (మనం న్యూస్ ) :** గ్రామ పంచాయతీల పరిశుభ్రతలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర మరువలేనిదని, గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ ప్రతిరోజూ నిర్వహించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం, పాత రెడ్డిపాలెం, జగ్గారం, వెంకటరావుపేట గ్రామ పంచాయతీలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను



పరిశీలించారు. ప్రతిరోజు గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా తిరుగుతూ చెత్త సేకరణ చేయాలని, ఆ చెత్తలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలియజేశారు. డ్రైనేజీలలో నీరు నిలవకుండా చూడాలని బ్లీచింగ్ సైతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాయం ను గెలిపించండి

**గుండాల, నవంబర్ 23 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ను గెలిపించాలని కోరుతూ కూటమి విస్తృత ప్రచారం నిర్వహించారు. గురువారం గుండాల మండల కేంద్రంలోని ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి పాయం వెంకటేశ్వర్లు గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సం పాపరావు, అబ్దుల్ నబీ, ఇల్లెందుల అప్పారావు, నరసింహులు, సిపిఐ నాయకులు షాహేద్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, మొలక మధు, మల్లయ్య ,మోహన్ రావు పుల్లయ్య ,యాకయ్య , రాజేషు, ఇస్రరు,తదితరులు పాల్గొన్నారు.



# గుండాలలో ఎన్డీ సభను జయప్రదం చేయండి

**గుండాల, నవంబర్ 23 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ న్యూ డెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ ఈసం కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం గుండాల మండలంలో సాయనపల్లి, కొడవటంచ, ఎలగలగడ్డ, కొమ్ముగూడెం, పాలగూడెం, నాగారం, చిన్నా వెంకటాపురం తదితర గ్రామలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈకార్యక్రమంని ఉదేశించి సిపిఐ (ఎంయల్) న్యూడేమోక్రసీ నాయకులు పర్షిక రవి, అరేం నరేష్, పినపాక నియోజకవర్గ అభ్యర్థి ఈసం కృష్ణలు లు మాట్లాడుతూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ ప్రజలను మభ్య పెడుతూ ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని వీరికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం గుండాలలో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, ఈసం కృష్ణ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి, బొమ్మెర వీరన్న, పూణెం సత్యం, బాల్య కిరణ్, ఈసం రామ చంద్రయ్య, ఈసం సాంబరావు, చీమల వసంతారావు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఎంపీడీవో రామారావు

**ఆళ్లపల్లి, నవంబర్ 23 (మనం న్యూస్) :** మండల పరిధిలోని 11 పోలింగ్ స్టేషన్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసే కనీస మౌలిక వస్తువులను కల్పించడానికి గాను గురువారం ఎంపీడీవో (నోడల్ అధికారి) రామారావు, ఎంపీఓ (సెక్టోరియల్ ఆఫీసర్) బతిని శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఎన్నికలకు అవసరమైనటువంటి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులు ఆదేశించడం జరిగినది పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సౌకర్యము, ఫ్యాన్లు, వికలాంగులు ఓటు వేయుటకు ర్యాంపు సౌకర్యం, ఓటర్లకు మంచినీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఎవ్వరికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంయుక్తంగా తెలియజేసరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, నాగరాజు, అన్వేష్, రమేష్, జీవన్, విజయ్ కుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక, నియంతృత్వ విధానాలు అనుసరిస్తున్న పార్టీలను ఓడించాలి

## – ప్రజా పంథా నాయకులు మధుసూదన్ రెడ్డి

**పినపాక, నవంబర్ 23 (మనం న్యూస్ ) :** ప్రజా వ్యతిరేక, నియంతృత్వ విధానాలు అనుసరిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పినపాక మండలంలో పినపాక, సీతంపేట జానంపేట గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామిక హక్కుల కోసం నిలబడాలని, ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించాలని కోరారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును తమకు మేలు చేసే నాయకులకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు పాల్గొన్నారు.



# దమ్ముంటే కాంగ్రెస్ విజయాన్ని ఆపండి

**భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన మండల నాయకత్వం...**

**30వ తారీఖు వరకు ఇదే ఉత్సాహంతో పనిచేయండి.**

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం. వెంకటేశ్వర్లు**

**సిపిఐ పార్టీ వారు తెనె పట్టు లాంటి వాళ్లు.. అరకు మాజీ ఎమ్మెల్యే ఎన్ హెచ్ శివశంకర్ స్వామి..**



**కరకగూడెం, నవంబర్ 23 (మనం న్యూస్)** : ఈనెల 30వ తారీకు వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పినపాక నియోజకవర్గ సిపిఐ,టిడిపి,టిజెఎస్,వైఎస్ అర్ టిపి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పాయం. వెంకటేశ్వర్లు గురువారం ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు మండలంలోని ఉన్నా అన్ని గ్రామాలలో రోడ్డు షో తో పటు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మోతే అటి సమీపంలోని ఎర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ ఈనెల 30వ తారీఖున జరుగు సవత్రిక ఎన్నికలలో భాగంగా హస్తం (చేతి) గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు.

**1.మహాలక్ష్మి**
**2.రైతు భరోసా**
**3.గృహజ్యోతి**
**4.ఇందిరమ్మ ఇండ్లు**
**5.యువ వికాసం**
**6.చేయూత వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు**

వివరించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు,ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేసి తాను అభివృద్ధి చెందారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తనను బలపరిచిన మిత్ర పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎక్స్ మినిస్టర్, ఏఐసీసీ ఇంచార్జ్ ఎన్ హెచ్ శివ శంకర్ రెడ్డి, చిక్కబల్లాపూర్ జిల్లా అధ్యక్షులు . కేశవ రెడ్డి, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బోల్లోజు అయోధ్య,నియోజక వర్గ కార్యదర్శి పుల్లారెడ్డి,సమత్ భట్టుపల్లి సర్పంచ్, నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అలాగే నన్ను ఆదరించి గెలిపిస్తే మీ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హూస్సెన్, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బుల్లోజు అయోధ్య చారి, సా రెడ్డి పుల్లారెడ్డి,మండల అధ్యక్షులు వంగరి. సతీష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.







## కోరం కనకయ్య గెలుపే లక్ష్యంగా ఉద్యమకారులు పనిచేయాలి...

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**గార్ల, నవంబర్ 23 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపే లక్ష్యంగా ఉద్యమకారులు కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి తోడేటి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో ర తోడేటి శ్రీను గౌడ్ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమరాజు జగదీష్ లు మాట్లాడుతూ ఉద్యమకారులు విద్యార్థులు మేలుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుల విద్యార్థులన జీవితాలతోటి ఆడుకున్నదని బంగారు తెలంగాణ అని చెప్పి కల్వకుంట్ల కుటుంబం బంగారమయం అయ్యిందని ఆరోపించారు.ఉద్యమకారులు అందరు కలిసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారన్నారు. ఉద్యమకారులు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం కష్టపడి కనకయ్యని గెలిపియడమే ధ్యేయంగా పనిచేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల ఉద్యమకారులు ఎస్కే జానీ మియా, వీరస్వామి, బుక్య శీను తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి : విపి గౌతమ్



**ఖమ్మం, నవంబర్ 23(మనం బ్యూరో):** పోలింగ్ కేంద్రాల్లో వసతులు, పెయింటింగ్ పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల పనులపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. మూతపడ్డ పాఠశాలలు ఉండి, పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటుచేసిన వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వసతులతో పాటు, పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, పరిసరాల్లో పార్టీ సంబంధ స్లొగన్స్ లేకుండా చేయాలన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో ఎంపిక కాని పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట కాంపౌండ్ వాల్ పనులు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు చేపట్టి పూర్తి చేయాలన్నారు. కాంపౌండ్ గోడలపై స్వీప్ సంబంధ స్లొగన్స్ వేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఇఓ సోమశేఖరశర్మ, డిపిఓ హరికిషన్, విద్యాశాఖ ఇఇ నాగశేషు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం అభివృద్ధి నా హాయంలోనే జరిగింది

- బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు
- ప్రజా శ్రేయస్సే నాకు ముఖ్యం
- పథకాలు కొనసాగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి

**ఎన్నికల ప్రచారంలో కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా, ఎడివల్లి కృష్ణ**



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 23 (మనం ప్రతినిధి)** : గులాబీ జెండాకు అన్ని వర్గాల అండ ఉందని నియోజకవర్గంలో గెలుపు తనదేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కుతుందని, ప్రజలను ఓటు అడిగే హక్కు కూడా తనకే ఉందని కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి, వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్, శ్రీనగర్, చాకలి బజార్, సబ్స్టేషన్ ఏరియా, టీచర్స్ కాలనీ, ఒడ్డుగూడెం, గట్టాయిగూడెం, గొల్లగూడెం, రాంనగర్, మార్కెట్ ఏరియా, 9వ వార్డు, బొల్లోరి గూడెం, ప్రశాంతినగర్, కాలనీ, రాహుల్ గాంధీ నగర్, శ్రీనివాస్ నగర్, కుంటి వాగుల గూడెం, బంజారా కాలనీ లలో విస్తృతంగా పర్యటించిన వనమా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణతో కలిసి ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో వర్మ వెంకటేశ్వరరావు మాట్లాడారు. వార్డు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తాను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడంతో పాటు అనేక ఉన్నత పదవులను చేపట్టినప్పటికీ తన నియోజకవర్గ ప్రజలను మాత్రం మరవలేదన్నారు. తాను ఎక్కడ ఉన్న ఏ పదవిలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజల బాగోగుల కోసమే ఆలోచిస్తానని అన్నారు. తన శ్వాస ఉన్నంతవరకు ప్రజల కోసమే ఆలోచిస్తానని, ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలతో కలిసి నడిచానని ముందు కూడా నడుస్తానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని అభివృద్ధిని చూసి ఓటేయాలనీ వనమా అన్నారు. శ్రేయస్సుతోపాటు ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల కోసం తాను ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాను అన్నారు. ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయని నియోజకవర్గ ప్రజల అండదండలు తనకే ఉన్నాయని త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపు తనదేనన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే తాను గెలవాలన్నారు. ఎందుకు ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు కొనసాగాలంటే కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మనం మహబూబాబాద్

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు

–ప్రియాంక గాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలి

–మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధా



**తొర్రూరు, నవంబర్ 23 (మనం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మహిళలకు పెద్దపీట వేసిందని మహిళా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు లూనావత్ రాధా అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మహిళలను చిన్నచూపు చూసిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. వేలాదిమంది మహిళలు హత్యలకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. పాలకుర్తిలో ఏకపక్షంగా పాలించి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని చూసిందన్నారు. ఎన్నికల్లో పాలకుర్తి కి సేవలు అందించే మంచి నాయకురాలు ఝాన్సీ రెడ్డి రావడం అదృష్టమన్నారు. మహిళలు ఏకమైతే బిఆర్ఎస్ సునామీలో కొట్టుకుపోతుందన్నారు. పాలకుర్తిలో పాలించే నాయకుడు ఎర్రబెల్లి మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తారని విమర్శించారు. మహిళలు మంచి స్థాయిలో ఉంటే ఓర్చుకోలేని దయాకర్ రావును మహిళలు ఏకమై పాలకుర్తికి తరిమించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నేడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ప్రియాంక గాంధీ విజయభేరి సభలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాలు రావాలంటే రేషన్ కార్డులు అడుగుతున్నారని, సంక్షేమ పథకాలు రాకుండా ఉండాలంటే రేషన్ కార్డు ఇవ్వొద్దని ప్రభుత్వం నిర్ణయించుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇలాంటి ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కోమళ్ల మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, తొర్రూరు, పెద్దవంగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, చిలక దేవేంద్రమ్మ, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, ముస్కు కవిత, పట్టణ అధ్యక్షురాలు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్






2014, 2018 ఎన్నికల్లో పట్టిన గతే బిజెపికి కాంగ్రెస్ కు పడుతుంది

**గార్ల, నవంబర్ 23 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని 2014–18 ఎన్నికల్లో పట్టిన గతే బిజెపి కాంగ్రెస్ పార్టీలకు పడుతుందని ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గార్ల పట్టణంలో హరిప్రియ విస్తృత ప్రచారంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాలుకానీ హామీలను ఇస్తున్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే ఇక్కడ ప్రజలు కొంతైనా నమ్మేవారని అన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాలమీద పడుతున్నరని నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని వారి మాటలు నమ్మితే మోసపోవడం ఖాయమని ఆమె అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన రేవంత్, ఇప్పుడు డబ్బులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుంటున్నారని ఆమె అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లు అధికారంలోకి రావడం కలగానే ఉంటుందని, గత సంక్షేమ పథకాలకు తోడు కొత్త పథకాలను మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని రైతుబీమా తరహాలోనే పేదల కోసం కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా ను అందిస్తుందని హరిప్రియ అన్నారు. దేశంలో అత్యధిక మందికి, ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని అన్నారు. 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్ రూ. 200 ఉండేదని తెలంగాణ వచ్చాక రూ. 2016 లకు పెంచుకున్నామని బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకారం ఏటా రూ. 500 పెంచుతూ 2028 నాటికి రూ. 5016 పెంచుతామని ఆమె అన్నారు. అర్హులైన పౌరులందరికి రూ. 15 లక్షలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష, పేదలకు రూ. 400 కే గ్యాస్ సిలిండర్ సంక్షేమ పథకాలు కేసీఆర్ మాత్రమే చేయగలరని ప్రజలు కేసీఆర్ ను మాత్రమే నమ్ముతున్నారని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని అన్నారు. కేసీఆర్ హైట్రిక్ కొట్టడం ఖాయమని ప్రతి కార్యకర్త సైనికులు లాగా పని చేయాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, ఎంపిటీసిల ఫోరం మండల అద్యక్షులు శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఖధీర్ బాబా, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసిలు, గ్రామ శాఖ అద్యక్ష, కార్యదర్శులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నాం



**తొర్రూరు, నవంబర్ 23 (మనం న్యూస్ ) :** డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎన్నారై మహేష్ తన్నీరు బృందం మాట్లాడుతూ.... రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వివిధ పథకాలతో దూసుకుపోతున్న విషయం అందరికీ విధితమే. కావున ప్రతి ఒక్కరూ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నాయకులను ఎన్నుకోవాలని ఎన్నారై బృందం తరపున మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ముఖ్యంగా అన్నా అంటే నేనున్నా అనే దయన్నను పోగొట్టు కోవద్దని, దయాగుణం గల దయన్నను గెలిపించుకోవాలని పాలకుర్తి ప్రజలకు ఎండ మించుకుంటున్నామని వారు అన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ఇటీవల ఓ నిరుద్యోగి ప్రవళిక ఉద్యోగం రాక మరణించిందని దానికి ఏమి సమాధానం చెబుతారని ఓ విలేఖరి ప్రశ్నించగా.. ఎన్నారై బృందము సమాధానం చెప్పకుండా అది టెక్నికల్ ఇష్యూ అని దాటవేశారు.

# ఓటు హక్కు మన అందరి కర్తవ్యం



**మహబూబాబాద్, నవంబర్, 23 (మనం ప్రతినిధి) :** ఓటుహక్కు వినియోగించుకోవడం మన అందరి కర్తవ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి స్వీ ప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాల ద్వారా చేపట్టిన వాక్ తాన్... కార్యక్రమాన్ని మూడు కోట్ల వద్ద జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కూరగాయల మార్కెట్లో విక్రయిదారులతో మాట్లాడారు ఓటు హక్కు పై అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు ఓటు వేయటం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తు చేశారు అందరూ ఓటు వేయాలని ఓటింగ్ శాతం పెంచాలని కోరారు భారీగా చేపట్టిన ఈ ర్యాలీ మూడు కోట్ల నుండి కోర్టు, మార్కెట్, మీదుగా నెహ్రూ సెంటర్ వద్దకు కొనసాగింది. వాకర్స్ అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు సహకార శాఖ అధికారి ఖుర్షీద్, యువజన క్రీడా శాఖ అధికారి అనిల్ కుమార్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చెరరిన 25 కుటుంబాలు



**గార్ల, నవంబర్ 23(మనం న్యూస్) :** గార్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామపంచాయతీలో 25 కుటుంబాలు గార్ల సొసైటీ అధ్యక్షుడు వడ్లమూడి దుర్గా ప్రసాద్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని దుర్గాప్రసాద్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ పార్టీ ప్రాథమిక సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం కృషి ప్రతి ఒక్కరు సైనికునివలే పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా వెంకటరెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్, పల్లెపంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దయన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

–ఏఐబిబిజే జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు



**తొర్రూరు, నవంబర్ 23 గురువారం (మనం న్యూస్ ) :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని సాయి నగర్ లో పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత బేడ బుడగ జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోట్ల విలువ గల భూమిని ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం బేడ బుడగ జంగాలకు దయన్న అందజేయడం గర్వకారణం అన్నారు. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన జంగాలకు అక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ లతో ఇక్కడ నివాసం ఉన్నట్లు సర్టిఫికెట్లు ఇప్పించారని, ఎన్నడు లబ్ధి పొందని బేడ బుడగ జంగాలు దయన్న హాయంలో లబ్ధి పొందాలని అన్నారు. జంగాలను ఏ నాయకులు పట్టించుకోలేదని, దయన్న వచ్చిన తర్వాత రాజకీయంగా అవకాశాలు కల్పించి ప్రజాప్రతినిధులను చేశాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి బేడ బుడగ జంగాలు మద్దతుగా ఉంటారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పాలకుర్తిలో దయాన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి, నాయకులు పస్తం హుస్సేన్, పస్తం శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్, వెంకటేష్, కిన్నెర సురేష్, సీతారాములు, తూర్పాటి కృష్ణ, సారయ్య, జానకిరామ్, శేఖర్, వెంకన్న, లక్ష్మి, తూర్పాటి రమణ, అలివేలమ్మ, ముత్తయ్య, అచ్చమ్మ, సంజీవ, అల్లం యాకూబ్, సరోజన, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.